

# జిప్ పౌచ్ తయారు చెయ్యడం ఎలా

ఈ వీడియోలో ఒక జిప్పర్ ఉన్న పౌచ్ ఎలా చెయ్యాలో నేర్చుకుంటారు. ఈ పౌచ్ సులువుగా అనేక విధాలుగా ఉపయోగపడుతుంది



పౌచ్ చెయ్యడానికి మీకు దాదాపు 13 అంగుళాల పొడవున్న ఒక జిప్ , లూప్స్ తయారు చెయ్యడానికి దాదాపు 6నుండి 8 అంగుళాల రిబ్బన్ , మ్యాచింగ్ దారం ఉన్నా ఒక బాబిన్ , ఇంకో ముఖ్యమైనది కలర్ ఫుల్ బట్ట కూడా కావాలి , అది 12అంగుళాలు బై 11½ అంగుళాల సైజ్ లో ఉండాలి .

ఇక పని మొదలు పెడదామా

జిప్పర్ తీసుకొని దాన్ని బట్ట వెడల్పు మీద పై భాగం పైకి వచ్చేలా పెట్టాలి .

జిప్పర్ ని బట్ట చివరికి జరిపి గుండుసూదులు ఉపయోగించి దాన్ని కదలకుండా పెట్టాలి , రన్నర్ లాగి జిప్పర్ తెరవాలి ..జిప్పర్ ఇంకో వైపున బట్ట అవతలి వైపు దగ్గరకు తీసుకెళ్లాలి , జిప్పర్ ను ఆ వైపు అంచు కి సరిగ్గా పెట్టి అది కూడా కదలకుండా గుండు సూదులు పెట్టాలి .

ఇప్పుడు మిషన్ దగ్గరకు వెళ్ళాలి.

A ఫుట్ ని జిప్పర్ ఫుట్ తో మార్చాలి , సూది పైనే ఉంచి లివర్ లాగి క్లాంప్ రిలీజ్ చేసి ప్రెషర్ ఫుట్ రిలీజ్ చెయ్యాలి ..జిప్పర్ ఫుట్ పొజిషన్ లో ఉంచాక ప్రెషర్ ఫుట్ లివర్ కిందికి దించి దాన్ని పట్టుకొనేలా చెయ్యాలి .

ఇప్పుడు జిప్పర్ ఒక వైపు నా సరిగ్గా జిప్పర్ ఎక్కువ భాగం మీ కుడివైపు ఉండేలా అంచుకు పెట్టాలి , జిప్పర్ అంచులో జాగ్రత్త గా కుట్టడం మొదలు పెట్టాలి , మీరు కుట్టేటప్పుడు మధ్యలో వచ్చే గుండుసూదులు తియ్యడం మర్చిపోకూడదు , మీరు చివరకు చేరుకోగానే బట్టన్ మిషన్ నుంచి తీసి దారాలు కట్ చెయ్యాలి.



జిప్పర్ అవతలి వైపు కూడా అలాగే రిపీట్ చెయ్యాలి .

అలాగే కుట్టేటప్పుడు గుండుసూదులు తీస్తూ ఉండాలి , ఈ విధంగా పూర్తి చెయ్యగానే మీకు బట్టకు రెండు వైపులా జిప్పర్ ఉంటుంది ..రన్నర్ లాగి ఆ జిప్పర్ మూసెయ్యాలి , బట్టన్ చదునుగా మడిచి జిప్పర్ బట్టకు మధ్యలో వచ్చేలా పెట్టాలి , వీడియో లో చూపించేలా బట్టపొరలను కదలకుండా గుండు సూదులు వెయ్యాలి .

రిబ్బన్ తీసుకొని ఒకటి రెండు అంగుళాల పొడవు , ఇంకొక్కటి మూడు అంగుళాల పొడవు ఉండేలా రెండు ముక్కలు కట్ చెయ్యాలి , ఇప్పుడు రిబ్బన్ చిన్న ముక్కను మడిచి దాన్ని బట్ట మధ్యలోకి వచ్చేలా జిప్పర్ కింద పెట్టాలి , దాని చివరాలు కదలకుండా గుండుసూది పెట్టాలి , పెద్ద రిబ్బన్ ముక్కను కూడా అదే విధంగా అవతలి వైపు పెట్టి గుండు సూది వెయ్యాలి .



ఇప్పుడు తెరిచి ఉన్న రెండు వైపులా కుట్టడానికి సిద్ధం.

జిప్పర్ ఫుట్ తీసి మళ్ళీ A ప్రెషర్ ఫుట్ పెట్టాలి , సూది పైకి ఉందా అనేది చూసుకోవాలి రెండు వైపులా మీరు పిన్ పెట్టిన రిబ్బన్ లు లూప్స్ కుట్టాలి. రివర్స్ స్టిచ్ సెలక్టర్ ఉపయోగించి రివర్స్ కుట్టు వేసి రెండు వైపులా లాక్ చెయ్యాలి , అవతలి వైపున కూడా అలాగే చెయ్యాలి.

ఇప్పుడు మనము పక్కన కుట్టడం చూద్దాము , బట్ట చివరన నీడిల్ ప్లేట్ పైనా ఉన్నా అర అంగుళం మార్క్ దగ్గరకు వచ్చేలా పెట్టుకోవాలి ..కుట్టడం మొదలు పెట్టి కుట్టు లాక్ చెయ్యాలి , పక్కన జిప్పర్ చివరికి వచ్చేవరకు కుట్టాలి ..రివర్స్ స్టీచర్ సెలక్టర్ .



తరువాత సూది ని ప్రెషర్ ఫుట్ కంటే పైకి తీసి జిప్పర్ కు గట్టిగా ఉండే భాగాన్ని దాటాలి.. అవతలి వైపు కూడా రివర్స్ స్టిచ్ సెలక్ట్ చేసి కుట్టడం మొదలు పెట్టాలి ..బట్టకు ఇంకోవైపు కి చేరేవరకు అలా కుట్టడం కొనసాగించాలి.



ఇప్పుడు అవతలి వైపున కూడా అలాగే రిపీట్ చెయ్యాలి , ఇక్కడ మీరు జిప్ దగ్గరకు చేరినప్పుడు దానిని తెరిచి ..సూదిని ప్రెషర్ ఫుట్ పైకి తీసి దాన్ని దాటాలి. రెండు వైపులా కుట్టులు లాక్ చెయ్యడం చాలా ముఖ్యం ..దారలు కట్ చేసి మీరు పని చేసే టేబుల్ దగ్గరకు చేరండి .

ఇప్పుడు జిప్పర్ పౌచ్ పక్కలు కలిపి కుట్టాలి , ఇప్పుడు మీరు రిబ్బన్లు కదలకుండా ఉంచిన వాటితో సహా లోపల ఉన్న పిన్ లు అన్నీ తీసేయండి .

ఇక్కడ చూపించినట్టు , ఎదురెదురు పక్కలను మడిచి మూలలను తయారు చేయండి..మూల నుంచి మూల ప్రాంతం 1½ అంగుళం ఉండేలా కొలవండి , సేరుగా ఒక లైన్ గీసి ఒక పాయింట్ ని మార్క్ చేయండి ..ఆ మడత కదల కుండా ఒక గుండుసూది వెయ్యండి .



అదే విధంగా మిగతా మూడు మూలలు కూడా చేయండి , మీరు వాటిని పూర్తి చెయ్యడం కాగానే 4 మూలాల పిన్ లు పెట్టి కుట్టడానికి సిద్ధం చెయ్యండి .

మార్క్ చేసిన వైపు ని ప్రెషర్ ఫుట్ కిందికి వచ్చేలా పెట్టండి ..స్టిచ్ పేటన్ సెలక్టర్ ని A దగ్గర పెట్టండి . స్టిచ్ లెంగ్త్ సెలెక్టర్ ని 2,3 మధ్యలో పెట్టండి ..కుట్టు ని లాక్ చేసి ఆ లైన్ మీదనే కుట్టండి . మిషన్ ఆపి బట్టన్ తియ్యండి.

మొత్తం నాలుగు మూలాల అలాగే కుట్లు వెయ్యండి ..ప్రతి చివర్లో కుట్టు లాక్ గుర్తుంచుకోండి .



పిన్ లు తీసేసి మూలాలు ¼ అంగుళం ఉండేలా వదిలి కత్తిరించండి.. ఆదే విధంగా మూడు మూలల్లో కూడా చెయ్యండి , రెండు వైపులా అదనంగా ఉన్న జిప్ కూడా కాస్త ఉంచి కట్ చేయండి .



మీరు దాదాపు పూర్తి చేశారు , ఇప్పుడు పౌచ్ ని తిరగేయ్యాలి ..దాని మూలాల సర్దుబాటు చేసి నీట్ గా కనిపించేలా చెయ్యాలి.

మీ బాక్సీ జిప్పర్ పౌచ్ సిద్ధం గా ఉంది..ఎంతో సులువుగా ఉంది,

ఇప్పుడు మీరు రకరకాల సైజ్ లు బట్టలు రంగులతో ప్రయోగాలు చెయ్యండి , మీ క్రియేటివిటీ అందరికి చూపించండి .